అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ

**ANDHRA PRADESH UNITED TEACHERS' FEDERATION**

**ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్**

యుటియఫ్ రాష్ట్ర కార్యాలయం; విజయవాడ



# సిపిఎస్ సమస్యలు - పరిష్కారాలు

**(ఒక అవగాహన)**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం వర్తించే ఉపాధ్యాయులు, ఉద్యోగులు దీర్ఘకాలంగా పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. CPS ఉపాధ్యాయుల ఖాతాల్లో జమలు సక్రమంగా నమోదు కాకపోవడం, జమలు మొత్తము తెలియకపోవడం, ఉప సంహారణ తదితర సమస్యలతో ఆందోళనకు గురి అవుతున్నారు. ఈ నేపథ్యంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్‌కు సంబంధించిన పలు అంశాలు, సమస్యలు, వాటి పరిష్కారాలు గురించి అవగాహన చేసుకుందాము.

పెన్షన్ సంస్కరణల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2004 జనవరి 1 నుండి కేంద్ర ప్రభుత్వ శాఖల్లోను, రాష్ట్ర ప్రభుత్వం 2004 సెప్టెంబర్ 1 నుండి రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోను కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (CPS )ను అమలులోకి తెచ్చాయి. ఈ పథకాన్ని పెన్షన్ ఫండ్ రెగ్యు లేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (PFRDA) దేశవ్యాప్తంగా అమలు చేస్తుంది. పథకానికి సంబంధించిన రికార్డుల నిర్వహణ నేషనల్ సెక్యూరిటీ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL) చేబడుతున్నది. జిఓ ఎంఎస్ నం.655, తేది.22.09.2004 ఉత్తర్వుల ప్రకారం సెప్టెంబర్ 1, 2004 తర్వాత విధులలో చేరిన ప్రతి ఉపాధ్యాయుడు,ఉద్యోగికి తొలుత సిపిఎస్ ఇండెక్స్ నంబర్లు కేటాయించబడ్డాయి. తదుపరి పర్మినెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నంబర్ (PRAN) పొందాలన్న ఆదేశాలు ట్రెజరీ సంచాలకులు జారీ చేశారు. సెప్టెంబర్ 1, 2004 తదుపరి విధులలో చేరిన ప్రతి ఉపాధ్యాయుడు తన బేసిక్ పే, డిఏలలో 10% సిపిఎస్ చందాగా ప్రతినెలా విధిగా చెల్లించాలి. మ్యాచింగ్ గ్రాంట్‌గా అంతే మొత్తమును రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా ఉద్యోగి ఖాతాకు జమ చేస్తుంది.

**ప్రాన్ నంబర్ పొందడము:**

ప్రాన్ నంబర్ పొందుటకు ఉపాధ్యాయులు ఫారమ్ 'ఎస్-1'లో తమ దరఖాస్తులను మూడు కాపీలు తమ డ్రాయింగ్ అధికారులకు అందచేయాలి. దరఖాస్తులోని 5 సెక్షన్‌లలో వివరాలు తప్పనిసరిగా పూర్తి చేయాలి. సెక్షన్ 'డి'లో పేర్కొన్న మూడు పథకాల్లో ఒకదానిని ఎంచుకొనడము మాత్రము తప్పనిసరికాదు. ఎటువంటి పథకాన్ని ఎంచుకొనకపోయినా అటువంటి పథకాన్ని డిఫాల్ట్ పథకంగా పరిగణించి 80% పెన్షన్ ఫండ్‌కు, 20% ఈక్విటి ఫండ్‌కు తరలిస్తారు. డ్రాయింగ్ అధికారులు 'ఫారమ్ ఎస్-5'లో తమ కార్యాలయ/పాఠశాలలోని సిపిఎస్ ఉపాధ్యాయుల వివరాలు పూర్తి చేసి ఉద్యోగి/ఉపాధ్యాయుల దరఖాస్తులను జతపరచి, రెండు సెట్ల కవరింగ్ లెటరుతో సంబంధిత ట్రెజరీ అధికారి వారి ద్వారా 'సెంట్రల్ రికార్డు కీపింగ్ ఏజెన్సీ (సిఆర్ఏ), ఎన్ఎస్‌డిఎల్ హైదరాబాద్ లేదా విశాఖ పట్నంలో గల 'కార్వే కన్సల్టెంట్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థకు ప్రాన్ నంబరు పొందడానికి పంపవలసి ఉంటుంది. ప్రాన్ నంబర్ జనరేట్ అయిన విషయము దరఖాస్తుదారుని మొబైల్ నంబర్ లేదా ఇ-మెయిల్‌కు ఎస్ఎంఎస్ పంపబడుతుంది. దరఖాస్తుదారుడు తన ప్రాన్ దరఖాస్తు యొక్క స్టేటస్ www.npscra.nsdl.co.in వెబ్‌సైట్‌లో గల Track the status of PRAN Card పై క్లిక్‌చేసి తెలుసుకొనవచ్చును.

**ప్రాన్ కిట్ :**

ప్రాన్ నంబరుకై దరఖాస్తు చేసిన 30 రోజులులోగా ప్రాన్ కిట్ దరఖాస్తుదారునికి పోస్టు ద్వారా పంపబడుతుంది. ప్రాన్ కిట్ నందు 'ప్రాన్ కార్డు, చందారుని వివరాలు, సమాచారంతో కూడిన బుక్‌లెట్, టి-పిన్ మరియు ఐ-పిన్ నంబర్లు' ఉంటాయి. ఐ-పిన్ నంబరు ఉపయోగించి చందాదారుడు ఆన్‌లైన్‌లో తన అకౌంట్‌లో గల మొత్తమును చూడవచ్చును. మరియు తన ఖాతాకు సంబంధించిన ఫిర్యాదు చేయవచ్చును. టి-పిన్ నంబర్ ఉపయోగించి సెంట్రల్ రికార్డు కీపింగ్ ఏజెన్సీ (సిఆర్ఏ) వారితో హెల్ప్‌లైన్ నంబర్ 1800222080కు కాల్‌చేసి మాట్లాడవచ్చును.

**ఎకౌంట్ చూసుకొనే విధానము :**

చందాదారుడు ఆన్‌లైన్‌లో తన ఖాతాలో గల నగదు జమలను ఎప్పటికప్పుడు సరిచూచుకొనవచ్చును. ఇందుకు www.cra-nsdl.com వెబ్‌సైట్‌ను సందర్శించాలి. ఈ వెబ్‌సైట్ ఓపెన్‌చేసిన వెంటనే NSDL సెంట్రల్ రికార్డు కీపింగ్ ఏజెన్సీ పేజీ కనపడుతుంది. ఈ పేజీలో సబ్‌స్క్రైబర్, నోడల్ ఆఫీసర్స్‌కు చెందిన రెండు డైలాగ్ బాక్సులు కనిపిస్తాయి.

సబ్‌స్క్రైబర్స్ డైలాగ్ బాక్స్‌లో చందాదారుని యూజర్ ఐడి అంటే ప్రాన్ నంబర్ టైప్ చేయాలి. పాస్‌వర్డ్ అంటే ఐ-పిన్ టైప్ చేయాలి. ఐ-పిన్ మీ వద్ద లేకుంటే ఫర్‌గాట్ పాస్‌వర్డ్‌పై క్లిక్ చేసి వచ్చిన పేజీలో ఇన్‌స్టంట్ రిసెట్ ఐ-పిన్ సెలక్ట్‌చేసి వచ్చిన వివరాలు పూర్తిచేసి క్లిక్‌చేస్తే చందాదారుని మొబైల్‌కు ఐ-పిన్ మెసేజ్ ద్వారా వస్తుంది.

యూజర్ ఐడి, పాస్‌వర్డ్ టైప్‌చేసి సబ్‌మిట్‌పై క్లిక్ చేస్తే చందాదారుని ఎకౌంట్ వివరాలు తెలిపే పేజీ ఓపెన్ అవుతుంది. ఈ పేజీలో చందాదారుని హోల్డింగ్ స్టాటస్, అకౌంట్ డిటెయిల్స్, ట్రాన్సాక్షన్ స్టేట్‌మెంట్, ఎగ్జిట్ విత్‌డ్రాయల్ రిక్వెస్ట్ వంటి బాక్సులు కన్పిస్తాయి. వాటిపై క్లిక్‌చేసి కావలసిన వివరాలు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఒకసారి ఐ-పిన్ ద్వారా ఓపెన్‌చేసి తర్వాత కావాలనుకుంటే పాస్‌వర్డ్ మార్చుకోవచ్చు.

**మిస్సింగ్ క్రెడిట్స్ :**

సిపిఎస్ ఉపాధ్యాయుల / ఉద్యోగుల చందాలు సంబంధిత పిఏఓలు అనగా సబ్‌ట్రెజరీ అధికారులు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయవలసి వుంటుంది. లేనిచో చందాదారుల ట్రాన్సాక్షన్ స్టేట్‌మెంట్ నందు జమలు నమోదుకావు. మిస్సింగ్ క్రెడిట్స్ ఉన్న చందాదారులు సిపిఎస్ అకౌంట్ వివరాలు అనెగ్జర్-1లో గల ప్రొఫార్మా పూర్తిచేసి వారి డిడిఓల ద్వారా సబ్‌ట్రెజరీ అధికారులకు అందజేయాలి. సబ్‌ట్రెజరీ అధికారులు వారి అకౌంట్ వివరాలను అప్‌డేట్ చేయాలి. ఇది ట్రెజరీల పరిధిలోని సమస్య. జిల్లా శాఖల సహకారంతో పరిష్కారం అవుతాయి.

**ప్రాన్‌కార్డ్ మిస్సింగ్ :**

ప్రాన్ కార్డు పోగొట్టుకొన్న ఉపాధ్యాయులు www.npscra. nsdl.co.in వెబ్‌సైట్ లాగిన్ అయి ఇ-ప్రాన్ ద్వారా ప్రాన్‌కార్డు డౌన్ లోడ్ చేసుకొనవచ్చును.

**ఉపసంహరణ (విత్‌డ్రాయల్) విధానము :**

నూతన పెన్షన్ విధానంలో చందాదారులు తమ ఖాతాలో జమలను ఉపసంహరణ (విత్‌డ్రా) చేసుకొను మార్గదర్శకాలను తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఎంఎస్ నం.62; తేది.07.03.2014 ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ ఉత్తర్వులలోని అనెగ్జరు-1 మరియు అనెగ్జరు-2లో తెలిపిన మార్గదర్శకాల ద్వారా తమ ఖాతాలోని జమలను పొంద వచ్చును.

**నూతన పెన్షన్ పథకము ప్రకారము విత్‌డ్రాయల్ మార్గదర్శకాలు (అనెగ్జర్-1) :**

1. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు నూతన పెన్షన్ పథకము క్రింద తమ ఖాతాలోని జమలను మూడు సందర్భాలలో విత్‌డ్రాయల్ చేసుకొనుటకు అవకాశమున్నది.

ఎ) **ఉద్యోగి పదవీ విరమణ సందర్భంలో:** ఉద్యోగి పదవీ విరమణ చేసినప్పుడు నెలసరి పెన్షన్ పొందుటకు కనీసము 40% పెన్షన్ ఫండ్ జమలు యాన్యుటి బాండ్స్, కొనుగోలుకు వినియోగించ వలసి వుంటుంది. మిగిలిన 60% జమలు పూర్తి మొత్తముగా చెల్లిస్తారు. లేదా చందాదారుడు ఎంపిక చేసుకున్న వివిధ చెల్లింపు పథకాల ద్వారా చెల్లిస్తారు. ఇందుకై పదవీ విరమణ పొందే ఉద్యోగులు సంబంధిత డ్రాయింగ్ అధికారి మరియు ట్రెజరీ అధికారి ద్వారా దరఖాస్తు చేయాలి. దీనికై Form 101- GS (Withdrawal Form for claim of Accumulated Pension wealth on Superannuation మరియు Form 101-GS-N (Single Nomini) లేదా Form 101-GS-N1 (Multiple Nomini) ఫారములు వినియోగించాలి.

బి) **ఉద్యోగి మరణించిన సందర్భంలో :** ఉద్యోగి సర్వీసులో ఉండగ మరణించిన సందర్భంలో అతని వారసులకు 100% ఎక్యుములేటెడ్ పెన్షన్ మొత్తమును చెల్లిస్తారు. ఇందుకై ఉద్యోగి వారసులు Form 103- GD (Withdrawal of Accumulated Pension wealth by claiment due to Death of Subscriber) ను తగిన ధృవపత్రము జతపరచి సంబంధిత డ్రాయింగ్ అధికారి మరియు ట్రెజరర్ అధికారి ద్వారా దరఖాస్తు చేయాలి.

సి) **పదవీ విరమణకు ముందే పథకము నుండి నిష్క్రమించు సందర్భంలో** ఉద్యోగి తన పదవీ విరమణకు ముందే పథకం నుండి నిష్క్రమించ దలచిన పెన్షన్ ఫండ్ జమలల్లో కనీసం 80% యాన్యుటి బాండ్స్ కొనుగోలుకు వినియోగించ వలసి వుంటుంది. మిగిలిన 20% జమలు పూర్తి మొత్తము చెల్లిస్తారు. లేదా చందాదారుడు ఎంపిక చేసుకున్న వివిధ చెల్లింపు పథకాల ద్వారా చెల్లిస్తారు. ఇందుకై Form 102- GP (Withdrawal Form for claim of Accumulated Pension wealth for exiting before the age of normal superannuation for Government Employees) మరియు Form 102-GP-N (Single Nomini) లేదా Form 401-AN (Multiple Nomini) ఫారములు వినియోగించాలి.

2. పదవీ విరమణ అనంతరం చెల్లించదగు మొత్తములో 40% గాని లేదా పదవీ విరమణకు ముందు నిష్క్రమించుటకు చెల్లించుదగు 20%గా, జమలు 70 సం॥లు వయస్సు వచ్చు వరకు పెన్షన్ ఫండ్ పథకాలలో పెట్టుబడి పెట్టుటకు చందా దారులకు అవకాశం ఉంది. 70 సం॥ల వయస్సు నిండిన వెంటనే చందాదారుని బ్యాంకు ఖాతాకు జమలు మొత్తము చెల్లించబడతాయి.

3. చందాదారుని పదవీ విరమణ తేదీ నాటికి అతని ఖాతాలో రెండు లక్షలు లేదా అంతకంటే తక్కువ మొత్తము నిల్వ ఉన్నట్లయితే సదరు మొత్తమును నగదుగా చెల్లిస్తారు. ఇందుకై ఫారమ్ 101-జిఎస్‌ను పూర్తి చేసి, ప్రత్యేక వినతి పత్రము జతపరచి పంపాలి.

4. పదవీ విరమణ సందర్భంలో కనీసం 40% జమలు యాన్యుటి బాండ్స్ కొనుగోలుకు వినియోగించవలసి వుంటుంది. ఇందుకు పిఎఫ్ఆర్‌డిఏ నిర్దేశించిన 7 సంస్థలలో ఒక దానిని ఎంపిక చేసుకోవలసి ఉంటుంది. అవి (ఎ) లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (బి) ఎస్‌బిఐ లైఫ్ (సి) ICICI ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్స్యూరెన్స్ (డి) హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్స్యూరెన్స్ (ఇ) బజాజ్ అలియన్జ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ (ఎఫ్) రిలయన్స్ లైఫ్ ఇన్స్యూరెన్స్ (జి) స్టార్ యూనియన్ డామ్ ఇచి లైఫ్ ఇన్స్యూరెన్స్ సంస్థలు.

5. చందాదారులు పైన తెలిపిన మూడు సందర్భములలో తగిన దరఖాస్తు ఫారమును భర్తీ చేసి, సంబంధిత ధృవపత్రములు జతపరచి, తన డ్రాయింగ్ అధికారి మరియు ట్రెజరీ అధికారి ద్వారా 'సెంట్రల్ రికార్డు కీపింగ్ ఏజెన్సీ' (సిఆర్ఏ), ముంబాయి కి పంపాలి. సిఆర్ఏ వారు సంబంధిత దరఖాస్తులను పరిశీలించి చెల్లించదగు మొత్తములను చందాదారుల బ్యాంక్ ఖాతాకు జమ చేస్తారు.

**సిఆర్ఏకు విత్‌డ్రాయల్ దరఖాస్తు పంపుటకు మార్గదర్శకాలు (అనెగ్జర్-2) :**

చందాదారులు తమ ఉపసంహరణ (విత్‌డ్రాయల్) దరఖాస్తుల ను నిర్దేశించిన ఫారములలో బ్లాక్ ఇంక్ పెన్‌తో దిద్దుడు, కొట్టివేతలు లేని విధంగా పూర్తి చేసి సంబంధిత డ్రాయింగ్ అధికారి మరియు ట్రెజరీ అధికారి ద్వారా సెంట్రల్ రికార్డు కీపింగ్ ఏజెన్సీకి పంపాలి. దరఖాస్తులో విధిగా పూరించవలసిన గడులు (మాండేటరీ సెల్స్) తగిన సమాచారంతో పూరించాలి. చందాదారుని ప్రాన్ నిలిపివేయబడని స్థితిలో వుండాలి. చందాదారుని చివరి నెల వేతనము నుండి తగ్గింపులు విధిగా డ్రాయింగ్ అధికారి మరియు ట్రెజరీ అధికారిచే చేయబడి ఉండాలి.

చందాదారుల పథక విత్‌డ్రాయల్ దరఖాస్తులను సంబంధిత డ్రాయింగ్ అధికారి పైన పేర్కొన్న మార్గదర్శకాల మేరకు సరిగా ఉన్నదీ లేనిది పరిశీలించి సంబంధిత ట్రెజరీ అధికారికి పంపాలి. ట్రెజరీ అధికారి దరఖాస్తును పిఎఫ్ఆర్‌డిఏ చెక్‌లిస్టు ఆధారంగా పరిశీలించి ధృవీకరించుకొని కవరింగ్ లెటర్‌తో 'సెంట్రల్ రికార్డు కీపింగ్ ఏజెన్సీ ఎన్ఎస్‌డిఎల్ ఈ గవర్నెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, ముంబాయి-13 చిరునామాకు పంపాలి. www.cra-nsdl.comకు లాగిన్ అయి ఆన్‌లైన్ రిక్వెస్టు ద్వారా కూడా పంపవచ్చును.

**లోన్స్ :**

పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ బిల్ చాప్టర్-3 మరియు సెక్షన్-4 ప్రకారము ఖాతా 25% వరకు Part with drawl పొందవచ్చని పేర్కొని ఉంది. కాని ప్రభుత్వ ఉత్తర్వులు రావలసి ఉంది.

**రిజిస్ట్రేషన్ ఫారములు :**

| | | |
|---|---|---|
| Form CSRF 1 | : | చందాదారుని రిజిస్ట్రేషన్ |
| Annexure II | : | అడిషనల్ రిక్వెస్ట్ వివరాలు |
| Annexure III | : | అడిషనల్ నామినేషన్ వివరాలు |
| Form S1 | : | చందాదారుని దరఖాస్తు |
| Form S5 | : | డిడిఓ కవరింగ్ లెటర్<br>చందాదారుని రిజిస్ట్రేషన్ కొరకు |
| Form S6 | : | డిటిఓ కవరింగ్ లెటర్<br>చందాదారుని రిజిస్ట్రేషన్ కొరకు |
| Form N3 | : | డిడిఓ రిజిస్ట్రేషన్ కొరకు |
| Form N4 | : | డిటిఓ కవరింగ్ లెటర్<br>డిడిఓ రిజిస్ట్రేషన్ కొరకు |

**చందాదారుని వివరాల మాడిఫికేషన్ ఫారములు :**

| | | |
|---|---|---|
| Form S2 | : | చందాదారుని వివరాల మార్పు |
| Form S7 | : | చందాదారుని ఫోటో మరియు సంతకం మార్పు |
| Form S8 | : | చందాదారుని ఫోటో మరియు సంతకం మార్పుకై<br>డిడిఓ కవరింగ్ లెటర్ |
| Annexure G 1 | : | చందాదారుని ఫిర్యాదు దరఖాస్తు |

**విత్‌డ్రాయల్ ఫారములు :**

| | | |
|---|---|---|
| Form 101 -GS | : | రిటైర్మెంట్ తదుపరి దరఖాస్తు |
| Form 102 -GP | : | రిటైర్మెంట్ ముందు దరఖాస్తు |
| Form 103 -GD | : | ఉద్యోగి మరణించిన సందర్భంలో |

(పైన ఫారములు www.npscra.nsdl.co.in వెబ్‌సైట్‌లో స్టేట్ గవర్నమెంట్ పేజీలో ఫారములు పై క్లిక్ చేసి పొందగలరు.)

**ఫిర్యాదులు :**

సిపిఎస్ ఖాతాదారులు తమ అకౌంట్స్‌కు సంబంధించిన ప్రాన్‌కార్డు రాకపోవడం, ఐ-పిన్, టి-పిన్‌లను తిరిగి పొందుటం, ఖాతాదారుల వివరాలను మార్పు చేయడం, ఖాతాదారుల వివరాలు అప్‌డేట్ కాకపోవడం, ఖాతాదారుల చందాలు అప్‌డేట్ చేయడంలో ఆలస్యం మరియు అప్‌డేట్ చేయకపోవడం, ట్రాన్సాక్షన్ స్టేట్‌మెంట్ తదితర సమస్యల పరిష్కారంకై తొలుత సంబంధిత ఎస్‌టిఓ / డిటిఓలకు డిడిఓల ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. వీటి ఆధారంగా ఎస్‌టిఓ / డిటిఓలు ఖాతాదారుల ఫిర్యాదులను సిఆర్ఏకు పంపుతారు. ఖాతా దారులు కూడా నేరుగా తమ ఫిర్యాదులను టి-పిన్ ఉపయోగించి సిఆర్ఏ హెల్ప్‌లైన్ నంబర్ 1800222080కు డయల్‌చేసి రిజిస్టర్ చేసుకొనవచ్చును. లేదా ఐ-పిన్ ద్వారా సిఆర్ఏ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి ఫిర్యాదు చేయవచ్చును.

# సిపిఎస్ ఎందుకు వచ్చింది? మనమేం చేయాలి??

సిపిఎస్ పథకం 2001–02 కేంద్రబడ్జెట్‌లో జాతీయ పెన్షన్ పథకం NPS పేరుతో భారత ప్రభుత్వం చేపట్టిన పెన్షన్ సంస్కరణల్లో భాగంగా వచ్చింది. అధికారంలో ఉన్నవారు ప్రపంచ బ్యాంక్‌కి యిచ్చిన హామీల్లో పెన్షన్ రద్దు ఒకటి. అందులో భాగంగా “PFRDA Bill” తొలిసారిగా ఎన్‌డిఏ (బిజెపి) ప్రభుత్వం పార్లమెంట్ ముందుకు తెచ్చింది. ఆ తర్వాత 2005లో యుపిఏ–1 ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఈ బిల్లును పార్లమెంట్‌లో వామపక్షాలు తప్ప మిగిలిన అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి. బెంగాల్, త్రిపుర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయలేదు. కేరళలో 2006లో ఎల్‌డిఎఫ్ అధికారంలోకి వచ్చి పెన్షన్ సంస్కరణలని రద్దు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో 01.09.2004 నుండి ఆనాటి ప్రభుత్వం అమలు చేసింది. ఫలితంగా సెప్టెంబర్ 1, 2004 తర్వాత సర్వీసులో చేరిన వారికి పాత పెన్షన్ రద్దయి సిపిఎస్ వచ్చింది. దీన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాపితంగా ఆందోళనలు జరిగాయి. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు అఖిలభారత సమ్మెలు చేశాయి. ఈ చట్టం పార్లమెంట్‌లో మార్పు చేయాలి. లేదా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో ఆమోదించాలి. మన రాష్ట్రంలో అధికారంలో ఉన్న అన్ని పార్టీలు “PFRDA Bill”ను పార్లమెంట్‌లో సమర్థించినవే. కేంద్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు అటు, ఇటుగా మారినప్పటికి ఇదే విధానాలు మరింత స్పీడుగా అమలు చేస్తున్నాయి. “PFRDA Bill” పరిశీలిస్తే ఇప్పుడు పెన్షన్ పొందుతారనుకునే వారికి సైతం పెన్షన్ రద్దు అయ్యే ప్రమాదం ఉంది. ఇది రాజకీయ నిర్ణయం. దేశవ్యాపితంగా పోరాడి మన పెన్షన్ సాధించుకోవాలి. అందుకోసం చేసే పోరాటాల్లో భాగస్వాములం కావాలి.

కాని ఎన్నికలువస్తే మనం ఇవన్నీ ఆలోచించం. మన జీవితాల్ని, విధానాలని తారుమారుచేసే పార్టీలు ఓట్లకోసం వస్తే వారినే సమర్థిస్తాం. లేదా ఎన్నికలతో మనకేం పనిలే అనుకొని దూరంగా ఉంటాం. ఫలితాలతో మనకు సంబంధంలేదు. నిర్ణయాలు మాత్రం మనల్ని శాసిస్తాయి. హక్కుల్ని కాలరాస్తున్న వారిని ద్వేషించడం మానేశాం. ఎందుకు మార్పులు వచ్చాయి అనేది అర్థం చేసుకోవాలి. ఎవరూ అడగలేదని, అడిగితేనే సమస్య పరిష్కారం అయ్యేదని భ్రమల్లో వున్నాం. ఇదే అవకాశంగా కొందరు రెచ్చగొట్టి సంఘటిత శక్తిని బలహీన పరచాలని చూస్తారు.

ఏ సమస్య అయిన సంఘటిత శక్తిగా పోరాడితే తప్ప పరిష్కారం కాదనేది అర్థం చేసుకొంటే మనం చేయాల్సిన కర్తవ్యం బోధ పడుతుంది. విధానాలలో మార్పులు తెచ్చేవారిపై పోరాటాలకు సిద్ధమవుదాం.!